
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 29.0 కనిష్ఠం : 19.0

ANDHRAJYOTHY

5



నారాయణపేట
జిల్లా వార్తలు

మంగళవారం 11 నవంబరు 2025



జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న సీఐ కమలాకర్

నిబంధనాలు

డీసీసీ అధ్యక్ష పదవులకు పెట్టుకున్న పారామీటర్స్‌తో తంటాలు

- అన్నీ పరిగణనలోకి తీసుకుంటే సమర్థులను ఎంపిక చేయలేని పరిస్థితి
- పలు జిల్లాల్లో ఎమ్మెల్యేలవైపు మొగ్గు చూపుతున్న అధిష్ఠానం
- జూబ్లీహిల్స్ ఎన్నికలు అయ్యాక అధ్యక్షులను ప్రకటించే అవకాశం
- జిల్లాల్లో పదుల సంఖ్యలో దరఖాస్తులు.. అదృష్టం ఎవరిని వరిస్తుందో?





మహబూబ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ దాదాపు పదేళ్ల అధికారంలో లేదు.. అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతోంది.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పదవుల్లో నియామకాలు ఆయా ప్రాంతాల సీనియర్ లీడర్ల కనుసన్నల్లోనే జరిగాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి ఇతర పార్టీల నుంచి భారీగా వలసలు వచ్చారు. కొందరు టికెట్లు దక్కించుకుని పోటీచేసి గెలిచారు. గతంలో మాదిరిగా సీనియర్ నాయకులు చెబితే పార్టీ పదవులకు నాయకులను ఎంపిక చేసే పరిస్థితులు ఇప్పుడు లేవు. అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ పదవులపై దృష్టి పెట్టాల్సి ఉండగా.. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికలు రావడం, పలు నియోజకవర్గాల్లో నాయకుల మధ్య వర్గపోరు ఉండటంతో కొంత తాత్సారం జరిగింది. దాదాపు రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలపేతం అయ్యే దిశగా అడుగులు వేస్తోంది. పీసీసీ పదవులను భర్తీ చేయగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన చాలామందికి అందులో అవకాశం దక్కింది. ఇక మిగిలింది డీసీసీ అధ్యక్షుల నియామకం. వాటిని కూడా భర్తీ చేసే పనిని పార్టీ ప్రారంభించింది. అందుకోసం గత నెల 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఏఐసీసీ నియమించిన పరిశీలకులు ఉమ్మడి పాలమూరులోని అన్ని జిల్లాల్లో పర్యటించారు. అధ్యక్ష పదవి కోరుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో ఆయా జిల్లాల నుంచి పదుల సంఖ్యలో ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే డీసీసీ అధ్యక్ష ఎంపిక కోసం పార్టీ పెట్టుకున్న కొన్ని నిబంధనలే ఇప్పుడు తంటాలు తెచ్చిపెడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ పారామీటర్స్‌ను పక్కకు పెడుతూ కూడా ఎంపికలు ఉండవచ్చనే చర్చ కూడా జరుగుతోంది.



మహబూబ్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

పారా మీటర్స్ పక్కకే..

డీసీసీ అధ్యక్షులుగా దరఖాస్తు చేసుకునే వారు కనీసం అయిదేళ్లపాటు క్రమశిక్షణతో, నిరంతరం పార్టీ కోసం పనిచేస్తున్నవారు అయ్యి ఉండలానే నిబధన పెట్టుకున్నారు. అలా లేని దరఖాస్తులను ఏఐసీసీ పరిశీలకులు తొలగిస్తారని స్పష్టం చేశారు. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షులుగా పనిచేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ రెండోసారి అవకాశం ఉండబోదన్నారు. పార్టీ నుంచి ప్రజాప్రతినిధిగా ఎంపికైన

(మిగతా 6లో..)



'ఆంధ్రజ్యోతి'తో ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లి లక్ష్మీదేవమ్మ

అనాథ శవమని డంపింగ్‌యార్డ్‌లో పూడ్చివేత

- తమబిడ్డే అంటున్న కుటుంబీకులు
- మృతదేహాన్ని అప్పగించాలని విన్నపం

మహబూబ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎవరూ రాకపోవడం, ఎలాంటి పోలీసు కేసు నమోదు కాకపోవడంతో జనరల్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన యువకుడి మృతదేహాన్ని డంపింగ్ యార్డులో పూడ్చిపెట్టారు. తీరా ఇప్పుడు ఆ యువకుడు తమ బిడ్డేనని, శవాన్ని అప్పగించాలని కుటుంబీకులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నవాబ్‌పేట మండలం రేకుల చౌడాపూర్‌కు చెందిన శివకుమార్ అలియాస్ ఈశ్వర్(22) కుటుంబం చాలా రోజులుగా నగరంలోని తిమ్మసానిపల్లిలో నివాసం ఉంటుంది. ఈశ్వర్ గత నెల 15న శ్రీశైలం వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. అక్కడ గుండు కొట్టుకున్న అతను 18న ద్విచక్రవాహంపై సొంతూరుకు వెళ్తూ, ఫతేపూర్ దాటిన తరువాత నవాబ్‌పేట శివారులో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు చికిత్స నిమిత్తం జనరల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 23న మరణించాడు. అతని వివరాలు లేకపోవడం, నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌లో గానీ, రూరల్‌లో గానీ ఎలాంటి ఫిర్యాదులు రాకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా మార్చురీలో ఉంచారు. గత నెల చివరలో పోలీసులు మునిసిపాలిటీకి అప్పగించారు. వాళ్లు తీసుకెళ్లి డంపింగ్‌యార్డ్‌లో గుంతతవ్వి, పూడ్చిపెట్టారు. అయితే మృతుడి ఫొటోలు అప్పటికే పోలీసులు సామాజిక మాధ్యమాలలో షేర్ చేశారు. ఫొటోలు చూసిన మృతుడి తల్లి లక్ష్మీదేవమ్మ, సోదరి మహేశ్వరి తమ బిడ్డేనని సోమవారం నవాబ్‌పేట పోలీసులను ఆశ్రయించారు. అక్కడి నుంచి ఆసుపత్రికి, మునిసిపల్ అధికారులను సంప్రదించారు. మృతదేహాన్ని తమకు అప్పగించాలని కోరుతున్నారు.

కష్టంగా మారిన మృతదేహం గుర్తింపు

అనాథ శవాలను డంపింగ్ యార్డ్‌లో పూడుస్తున్నారు. కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాలతో పాటు అక్కడికి రెగ్యులర్‌గా వచ్చే శవాలను పూడుస్తుండటంతో ఇప్పుడు అందులో ఈశ్వర్ మృతదేహం వెలికితీయడం అంత సులువుకాదని మునిసిపల్ సిబ్బంది చెబుతున్నారు. తహసీల్దార్ అనుమతితో డీఎన్ఏ పరీక్ష చేసి మృతదేహాన్ని అప్పగించాలన్నా.. అక్కడున్న మృతదేహాలలో ఈశ్వర్‌ది ఏదన్నది తెలుసుకోవడం క్లిష్టంగా మారింది.

నకిలీ నోట్లు స్వాధీనం

- నలుగురు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన జడ్చర్ల సీఐ



స్వాధీనం చేసుకున్న నకిలీ నోట్లు

జడ్చర్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ నోట్లను చెలామణి చేసిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జడ్చర్ల సీఐ కమలాకర్ వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో ఇద్దరు మైనర్‌లు ఉన్నారని చెప్పారు. వారి వద్ద రూ.9,600 నకిలీ నోట్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జడ్చర్ల పట్టణానికి చెందిన ఓ మైనర్ వెంకటేశ్వరకాలనీలోని ఓ కిరాణ దుకాణంలో నకిలీ రూ.500 నోటును చెలామణి చేస్తూ ఆదివారం పట్టుబడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా, మరో మైనర్ తనకు ఆ నోట్లు ఇచ్చాడని తెలిపాడు. నకిలీ నోట్లను ఇచ్చిన మైనర్‌ను పట్టుకునేందుకు వెళ్తుండగా అవి ఇచ్చిన మైనర్ బాలుడితో పాటు మరో ఇద్దరు కారులో ఉండగా పట్టుకున్నామని చెప్పారు. బాలుడితో పాటు రాజాపూర్ మండలం చెన్నవల్లి గ్రామానికి చెందిన పిట్టల శివకుమార్, చెన్నయ్యల వద్ద సోదాలు చేయగా రూ.500 నోట్లు 14, రూ.200 నోట్లు 13 లభ్యమయ్యాయని వివరించారు. వారిని విచారణ చేయగా తమకు మరో వ్యక్తి నకిలీ నోట్లను ఇచ్చాడని, వాటిని తాము కేవలం చెలామణి చేస్తామని విచారణలో తెలిపారన్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాలలో, పెద్ద మనుషులు, చిన్నవాళ్లు ఉన్న దుకాణాలలో అనుమానం రాకుండా నకిలీ నోట్లను చెలామణి చేస్తున్నట్లు వారు వివరించారని చెప్పారు. గడిచిన మూడు నెలలుగా సుమారు రూ.2 లక్షల మేర ఆ నోట్లను చెలామణి చేసినట్లు తెలిపారు. నకిలీ నోట్లను ఇచ్చిన వ్యక్తి కోసం గాలిస్తున్నామన్నారు. నకిలీ నోట్ల విషయంలో పట్టణ ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో జడ్చర్ల ఎస్ఐ జయప్రసాద్, క్రైం కానిస్టేబుల్స్ విష్ణు, నరసింహ ఉన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2)భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 21-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.7-10-107,1వ అంతస్తు,రాజీవ్ మార్గ్,గద్వాల్,గద్వాల్ జిల్లా-509125.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GADWLPJ2505030004	BOYA RANGASWAMI	GADWLRE2502130008	VENKATESWARULU N
GIEJAPJ2502050013	T NARASIMHA	GADWLPJ2505240002	KISHTANNA K
GADWLPJ2505120009	PARUSHA RAMUDU V	GADWLPJ2505300004	ANJANEYULU

వేలం తేది: 21-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డి.నం.2-2D6,ఫ్లాట్ నం.1920,2వ అంతస్తు,తెలంగాణ చౌరస్తా,ప్రశాంత్ రెసిడెన్సీ మెడ్రస్ స్కూల్‌ప్రక్కన రోడ్,మహబూబ్‌నగర్-509001.మహబూబ్‌నగర్‌జిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MHBNRRE2505030005	KUMMARI SRINIVASULU	MBBNRRE2505220001	PEDDAPURAM BUDDAPPA
JADRLPJ2505030004	SATTAR KHAN	MBBNRPJ2505230008	LAKSHMAN KELOTH
MHBNRPJ2505140003	ANJANEYULU BAPANI	MHBNRRE2505300002	BHASKARA CHARYKONDOJU
MHBNRPJ2505170007	SRINIVASULU B	MHBNRPJ2505310008	GUNDU SANJEEVA
MBBNRRE2502190002	MK BABY SUREKHA		
MHBNRPJ2505190002	PAPAGALLA VENKATAIAH		

వేలం తేది: 21-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.1-6-631A,1వ అంతస్తు,హైదరాబాద్ రోడ్,నారాయణపేట,నారాయణపేట జిల్లా-509210.నారాయణపేటజిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NARAPPJ2505120006	NARSIMULU	NARAPPJ2505220002	EDIGI SRINIVASULU GOUD
NARAPPJ2505140003	BALAPPA PAPANNA		
NARAPPJ2502170001	RAGHUVEER BOGAM		

వేలం తేది: 21-11-2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 5-1&5-2, 1 వ అంతస్తు, దుర్గానగర్ కాలనీ,దిల్‌సుఖ్‌నగర్,జిల్లారంగారెడ్డి,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
SHADNPJ2502170004	KONDAKALLA SUDHARSHAN	SHADNPJ2502250002	JATAVATH VISHNU

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ మధుసూధన్‌ను** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.11.2025
స్థలం: మహబూబ్‌నగర్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అందెశ్రీ యాదిలో...

- పాలమూరుతో విడదీయరాని అనుబంధం 6
- ఉద్యమ సమయంలో పలు కార్యక్రమాలకు హాజరు
- ఆయన మృతికి ప్రజాప్రతినిధులు, అభిమానుల సంతాపం

పెదరిపాడ్ గుట్టల్లో చిరుతల సంచారం

- ఒకేసారి రెండు కనిపించడంతో భయాందోళనకు గురైన గ్రామస్థులు 7
- గుట్ట పరిసరాల్లో ఆనవాళ్లను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు
- నేడు బోను ఏర్పాటు చేస్తామని వెల్లడి

నిర్లక్ష్యం వహించొద్దు

- ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- కలెక్టర్ విజయేందిర బోయి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఇచ్చిన ప్రతీ దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో, సీఎం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించి శాఖలు కౌంటర్ సకాలంలో దాఖలు చేయాలని చెప్పారు.

అందెశ్రీకి నివాళి

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీ, గురుకుల పాఠశాలను సంబంధిత అధికారులు, జిల్లా అధికారులు తనిఖీలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారులు సందర్శించి, సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అంతకు ముందు ప్రముఖ కవి అందెశ్రీ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి. సంతాపం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీవో నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలమూరులో అలర్ట్

- ఢిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో వాహనాల తనిఖీలు



మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

మహబూబ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బాంబుపేలుళ్లతో పాలమూరులో పోలీస్ శాఖ అలర్ట్ అయ్యింది. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని సున్నిత ప్రాంతాలపై దృష్టి సారించారు. నగరంలోని వన్‌టౌన్, రూరల్, టూటౌన్ పోలీసులతోపాటు జడ్చర్ల పోలీసులు సోమవారం రాత్రి పలు కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్‌ను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. పోలీసులంతా అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం ఉప ఎన్నిక ఉండటంతో ఇప్పటికే కొందరు పోలీసులు బందోబస్తుకు వెళ్లారు. మిగతా వారికి సెలవులు ఇవ్వొద్దని, అందరూ విధుల్లో చేరాలని చెప్పినట్లు సమాచారం.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ అసోసియేషన్

నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 110.00
హోల్ సేల్	: 122.00
డ్రెస్ట్	: 191.00
స్కిన్ లెస్	: 218.00

లాంచీ ప్రయాణానికి నేడు బ్రేక్

బుకింగ్స్ లేక.. 70 మంది ఉంటేనే ప్రయాణం 6

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

565 గ్రాముల గంజాయి పట్టివేత

- కోయిలకొండ మండలం గార్లపహాడ్ దగ్గర 260 గ్రాములు..
- జడ్చర్ల మండలం బండమీదిపల్లి శివారులో 305 గ్రాములు

మహబూబ్‌నగర్/జడ్చర్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసులు సోమవారం 565 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. మహబూబ్‌నగర్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కవిత ఆధ్వర్యంలో కోయిలకొండ మండలం గార్లపహడ్ దగ్గర వాహనాలు తనిఖీ చేశారు. మద్దూరు మండలం అప్పిరెడ్డిపల్లికి చెందిన నాగనోళ్ల పెద్ద హన్మంతు, కోయిలకొండ మండలం గార్లపహడ్‌కు చెందిన చిన్నరాజు ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. వారి వద్ద 260 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్‌లు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరుచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. తనిఖీల్లో ఎస్ఐ రాజేందర్, సిబ్బంది రియాజ్, రాఘువేందర్, ఎలియా, బాలయ్య పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో నిందితులను చూపుతున్న పోలీసులు

బండమీదిపల్లి శివారులో..

జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బండమీదిపల్లి శివారులో తనిఖీలు నిర్వహిస్తుండగా, గంజాయి విక్రయిస్తున్న జార్ఖండ్‌కు చెందిన ప్రకాశ్ రవిదాస్‌ను అరెస్ట్ చేసినట్లు జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ్‌రెడ్డి తెలిపారు. అతని వద్ద 305 గ్రామల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జార్ఖండ్ నుంచి గంజాయిని తెచ్చి, రూ.500కు 10 గ్రాములు విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని చెప్పారు. పట్టుబడిన వ్యక్తి ఉదండాపూర్ రిజర్వాయర్‌లో పనులు చేపడుతున్న ఆర్‌బీఆర్ కంపెనీలో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడని వివరించారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వదోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను నవంబర్ 21, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :అదిలాబాద్- రాజీవ్‌నగర్	
664857015020	నజీర్ నజీర్
శాఖపేరు: ఆరెపేట	
220062001449	గుండవేణి అఖిల్
220062000754	మామిడి అక్కమ్మ
220062000993	మామిడి అక్కమ్మ
220062001697	కాంబోజ రమేష్
220062001745	దొనకొండ గంగ కిశోర్
220062001782	దాస క్రాంతి కుమార్
220062001839	ఫరాన ఎ
220062001896	గడ్డం వారిక
శాఖపేరు :భూపాలపల్లి	
440062002467	రేపాక వెంకటేశ్వర్లు
440062002644	పుల్ల సృజన్
440062003194	దరావత్ రూప్లా
శాఖపేరు :బోధన్	
376962007265	సయ్యద్ ఉస్మాన్
శాఖపేరు :బోయిన్‌పల్లి	
761262000245	చిక్కొండ్ర నాగమ్మ
శాఖపేరు :చంద్రంపేట	
220162001169	మెరుగు సాయి కిరణ్
220162001407	బంటు లక్ష్మి
శాఖపేరు :[illegible]	
221862002680	గుంపల్లి వెంకటయ్య
221862002049	బొప్పమోని విజయ్
శాఖపేరు :గజ్వేల్	
774157000031	జగల్ కిశోర్ ఉపాధ్యాయ్
శాఖపేరు :హుస్నాబాద్	
787562000698	బైరి రాము
శాఖపేరు :హుజూరాబాద్-తెలంగాణ	
362962005898	గూడెపు శ్రీనివాస్
362962005901	గుర్రం రాజు
362962006286	పునీత జన్ను
శాఖపేరు :హైదరాబాద్-అల్వాపూర్ టౌన్‌షిప్	
728662001193	అంజక ప్రసాద్ రావ్
శాఖపేరు :హైదరాబాద్-కొండాపూర్	
424557000013	కిషన్ కుమార్ సింగ్
శాఖపేరు :హైదరాబాద్-ఎల్బీనగర్	
131462001813	అప్పారావు మున్నవ
శాఖపేరు :హైదరాబాద్-రాంపల్లి	
465662000160	గవుజె వెంకటరమణారావు
శాఖపేరు :హైదరాబాద్-తిలక్ రోడ్	
453457000008	నిఖిల్ ఎం సాహు
శాఖపేరు :హైదరాబాద్ -తుక్కుగూడ	
721362000688	ఆళ్ల ప్రభు
శాఖపేరు :హైదరాబాద్-అల్వాల్	
111757000026	ప్రశాంతి తడకమళ్ల
111757000027	ప్రశాంతి తడకమళ్ల
111762002154	వ్యాయపతి బాలరామ్‌దాస్
శాఖపేరు : హైదరాబాద్-చందానగర్	
058857000049	మెనటి మహేష్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :హైదరాబాద్-గచ్చిబౌలి	
111462005740	రాజేష్ గొట్టిముక్కల
శాఖపేరు :హైదరాబాద్-హస్తినాపూర్	
386657000040	సిహెచ్ రమేష్
శాఖపేరు :హైదరాబాద్-కూకట్‌పల్లి	
631262032964	నరేంద్ర భారత్ మలిశ
శాఖపేరు :హైదరాబాద్-మాదాపూర్	
004062025637	సంగీత ఇంగ్లే
004062025616	సంగీత ఇంగ్లే
004062029656	మాదాసు మల్లికార్జున
శాఖపేరు :ఇప్పగూడెం	
286362002126	కత్తుల గాలయ్య
శాఖపేరు :జగిత్యాల	
280862000697	వాగల్ల సతీష్
280862009248	దొనకంటి రాజేశ్వరి
శాఖపేరు :జనగాం	
070362016723	మాదర్ల కుమార్
070362017781	కందుల మంజుల
శాఖపేరు :కరీంనగర్	
043857000118	సయ్యద్ అతివుల్లా
శాఖపేరు :కరీంనగర్-కోతిరాంపూర్	
240062002013	సయ్యద్ అబ్దుల్ సలాం
శాఖపేరు :కరీంనగర్-మంకమ్మతోట	
130762002628	కడకుంట్ల రాజమల్లేష్
శాఖపేరు :కొల్లూర్	
630857001905	టివి ప్రసాద్‌గుప్తా
శాఖపేరు :[illegible]	
222262001125	అరుకలి గోవిందమ్మ
శాఖపేరు : కోరుట్ల	
775562000685	బల్లె సుమన్
శాఖపేరు :కూకట్‌పల్లి -నిజాంపేట్	
180557000084	మేడిశెట్టి సాయినిఖిల్
శాఖపేరు :లింగంపల్లి	
762162000632	కదాజి గంగారాంరావు
శాఖపేరు :మాదాపూర్	
220762000793	లంక భీమయ్య
220762001103	మునుగూరి నర్సు
శాఖపేరు :మహబూబాబాద్	
750162004048	బోడ రమేష్
750162003414	చిట్టిమల్ల శంకర్
శాఖపేరు : మహబూబ్‌నగర్	
068962030826	సిద్ధి శంకరయ్య
068962031354	ఎల్లప్ప కొత్త
068962031419	కనుగంటి శ్రీహరి
068962032004	ఎ సరిత
068962032907	గుండమల్ల అలివేలు
శాఖపేరు : మెదక్	
069062023808	కట్రోత్ బిజ్జ
069062025281	పూలబోయిన మల్లేశం
శాఖపేరు :మిర్యాలగూడ	
280662007806	మట్టయ్య బెల్లంకొండ
280657000014	బలి నరేష్
280662008356	గుగులోతు లలిత

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :మోతీల	
236757000040	రాజు బంగారి
శాఖపేరు :ముదోల్-ఆంధ్రప్రదేశ్	
204562001717	గజగిరి చిన్న మారుతి
204562006703	ధర్మపురి రాజ్
204562005173	రామబోయిన సురేష్
శాఖపేరు :నాగర్ కర్నూల్	
377762005717	బోయ శ్రీశైలం
శాఖపేరు :నకిరేకల్	
380062005420	వంటిపాక ప్రదీప్
శాఖపేరు :నల్గొండ	
059962009891	మహ్మద్ యూనుస్
శాఖపేరు :పరకాల	
749262002663	మూరపెల్లి రేణుక
శాఖపేరు : పెద్దపల్లి	
068362016711	కొమురవెల్లి రమేష్
శాఖపేరు :సాలిక్‌పూర్	
286562002116	జంగిరాజు
286562002129	ముస్త్యాల రేణుక
శాఖపేరు :షాద్‌నగర్	
379962005130	రాసూరి వెంకటేశ్
శాఖపేరు :సిద్దిపేట	
069162020851	రామోళ్ల భాగ్యలక్ష్మి
069162023368	యూళ్ల లింగారెడ్డి
శాఖపేరు :సిరిసిల్ల-తెలంగాణ	
363262005077	వేరెళ్ల అనిల్
363262006153	గుర్గిళ్ల ప్రశాంత్
శాఖపేరు : సూర్యాపేట	
280762009545	పాశం స్వాతి
శాఖపేరు :ఉప్పల్	
222362001260	కురువ రామాంజనేయులు
శాఖపేరు :ఉత్తనూర్	
222462001285	హరిజన శెట్టికు
222462001292	బోయ తిరుమలేష్
శాఖపేరు :వనస్థలిపురం	
030462006644	కందుకూరి శివకుమార్
030462006714	వాసుదేవుల రామకృష్ణారెడ్డి
శాఖపేరు :వెల్దల్ల	
221362001587	లక్ష్మీ లక్కంపల్లి
శాఖపేరు :వికారాబాద్	
395862003590	బి అశోక్
395862003038	బేసెటి సుగుణమ్మ
శాఖపేరు :వనపర్తి	
131162023486	మంద్ల చిన్నమ్మ
131162023745	వంగలి వెంకటమ్మ
131162024573	గవ్‌రెడ్డి నరహరిరెడ్డి
శాఖపేరు : కడప	
067462011061	పి లక్ష్మీ శోభ

తేది:11.11.2025
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్,హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ (భూపాలపల్లి), జనగాం, మెదక్, కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,నిజామాబాద్, నిర్మల్,మంచిర్యాల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

పరిశోధన ఫలితాలను పుస్తకం రూపంలో ముద్రించాలి

» పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్‌బాబు, అధికారులు

పాలమూరు యూనివర్సిటీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పరిశోధన ఫలితాలను పుస్తకాల రూపంలో ముద్రించి భవిష్యత్ తరాలకు అందించాలని పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో పనిచేస్తున్న వాణిజ్యశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ వెంకటేష్ మద్దె సమర్పించిన పీహెచ్‌డీ థీసిస్‌ను ఇంటర్నేషనల్ పబ్లికేషన్ లాంబర్డ్ అకాడమీ పబ్లికేంటింగ్ 'ఫార్మర్స్ పర్సెప్షన్ టు వర్డ్ క్రాప్ ఇన్సూరెన్స్' అనే పుస్తకాన్ని సోమవారం పరిపాలన భవనంలో వీసీ చాంబర్‌లో రిజిస్ట్రార్‌తో కలిసి ఆవిష్కరించారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ప్రవీణ, విభాగధిపతి డాక్టర్ అనురాధరెడ్డి, డాక్టర్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

కంప్యూటర్‌లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం పీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్, డాక్టర్ మాలవి, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్స్ డాక్టర్ గౌస్‌మోయినొద్దీన్, డాక్టర్ భూమయ్య, విభాగ అధిపతి డాక్టర్ పండుగ రామరాజు, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో లాంచీ ప్రయాణానికి నేడు బ్రేక్

» బుకింగ్స్ లేకపోవడమే కారణం



సోమశిల కృష్ణానదిలో ఏసీ లాంచీ

కొల్లాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల కృష్ణానది మీదుగా శ్రీశైలం పాతాళగంగ వరకు వెళ్లే ఏసీ లాంచీ ప్రయాణానికి మంగళవారం బ్రేక్ పడింది. కృష్ణానదిలో వారంలో మూడు రోజుల పాటు మంగళ, గురు, శనివారాల్లో పర్యాటకులకు సోమశిల కృష్ణానది మీదుగా శ్రీశైలం వరకు ఏసీ లాంచీ ప్రయాణం అందుబాటులో ఉండాలని మంత్రి జూపల్లి కృష్ణారావు టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో గత శనివారం సోమశిల నుంచి శ్రీశైలం వెళ్లిన ఏసీ లాంచీ ఆదివారం సాయంత్రం తిరిగి సోమశిలకు చేరుకుంది. మంగళవారం వెళ్లాల్సిన లాంచీ ప్రయాణం సరైన బుకింగ్స్ లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు టూరిజం శాఖ అధికారులు వెల్లడించారు. కృష్ణానది మీదుగా లాంచీ ప్రయాణం జరగాలంటే కనీసం 70 మంది బుకింగ్ చేసుకుని ఉండాలని అధికారులు వెల్లడించారు.

ని'బంధనాలు'

(5వ పేజీ తరువాయి)

వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ డీసీసీ పీఠానికి పరిగణలోకి తీసుకోరని, అలాగే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల దగ్గరి బంధువులకు కూడా అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. డీసీసీ అధ్యక్ష నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా నాయకులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. కాగా ఏఐసీసీ ఏర్పాటు చేసిన పారామీటర్స్‌ను పరిగిణలోకి తీసుకుంటే చాలా జిల్లాల్లో డీసీసీ పదవికి సమర్థులను ఎంపిక చేయలేని దుస్థితి నెలకొంది. ఐదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన నాయకులు చాలామందే దరఖాస్తుదారుల్లో ఉన్నారు. కానీ వారు పార్టీని సమర్థంగా నడిపించగలరా? అనేది ప్రశ్నగా ఉంది. అలాగే ప్రజాదరణ విషయంలో కూడా చాలా తేడా కనిపిస్తోంది.

ఉమ్మడి జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికల కంటే కాస్త ముందు మాత్రమే అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు వలస వచ్చారు. ఐదుగురు బీఆర్ఎస్ నుంచి రాగా.. గద్వాలలో సరిత మినహా అందరూ గెలుపొందారు. వారితోపాటు రెండోశ్రేణి నాయకులు కూడా చాలామంది చేరారు. వారందరికీ ఐదేళ్ల నిబంధన అడ్డువస్తోంది.

జిల్లాల్లో ఇలా..

ఏఐసీసీ ఇచ్చిన నిబంధనల్లో ప్రస్తుతం డీసీసీ అధ్యక్షులుగా ఉన్నవారిని మరోసారి కొనసాగించబోమని ఉంది. అయితే నారాయణపేటలో ప్రశాంత్‌రెడ్డి మరోసారి ఆశిస్తున్నారు. ఆయన ఇతర డీసీసీ అధ్యక్షులు ఉన్నంతకాలం లేరు. వాకిటి శ్రీహరి తర్వాత ఆయనకు ఆ పదవి వరించింది. అయితే ఈసారి కూడా ఆయన ప్రధాన పోటీదారుగా ఉండగా.. ఆయననే ఎంపిక చేస్తారనే టాక్ నడుస్తోంది. దీనివల్ల మరో పారామీటర్‌ను పక్కకు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. ఇక్కడ ప్రధానంగా ఆరుగురు బరిలో ఉన్నారు. కొడంగల్ ప్రాంతానికి చెందిన మహిళా నాయకురాలు ప్రసన్నారెడ్డి కూడా గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

● నాగర్‌కర్నూల్ జిల్లాలో సుమారు 20 మంది డీసీసీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇక్కడ ప్రజాప్రతినిధి నిబంధనను కాదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డివైపు సానుకూలత ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనతోపాటు బిజినేపల్లి మండలానికి చెందిన సుహాసన్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్, యూత్ కాంగ్రెస్ నుంచి కొడిదెల రాము, కల్వకుర్తి నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జగన్, కొల్లాపూర్ నుంచి రాము యాదవ్, అచ్చంపేట నుంచి హనుమంతరావు కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. రెండో అధికార కేంద్రం కాకుండా.. గతంలో బీఆర్ఎస్ అమలు చేసిన ఫార్ములానే కాంగ్రెస్ అమలు చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ప్రజాప్రతినిధులు సూచించిన వారికే పదవులు ఇస్తే మేలనే అభిప్రాయ ఉంది. లేకపోతే వర్గపోరు పెరిగి, సంస్థాగతంగా పలుచనవుతామని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం.

● మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ మరోసారి అవకాశం కోరుతుండగా.. సీనియర్ నాయకులు ఎన్‌పీ వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, సంజీవ్ ముదిరాజ్, బెక్కరి అనితతోపాటు ఎంఎస్ఎన్ గ్రూపు నుంచి రాజకీయాల్లో వచ్చిన జీవన్‌రెడ్డి పోటీ పడుతున్నారు. అయితే ఎక్కువ మంది ఆశావహులు ఉండటం.. అందరూ సీనియర్లే కావడంతో విభేదాలు రాకుండా.. మరోసారి జీఎంఆర్‌కే అవకాశం ఇస్తారనే ప్రచారం కూడా ఉంది. అయితే జీవన్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో బలమైన ప్రయత్నాలు చేస్తున్నారు.

● గద్వాలలో ప్రధానంగా సంపత్‌కుమార్ కుమారుడు దీపక్ ప్రజ్ఞ, గద్వాల ఇన్‌చార్జి సరిత మధ్యన పోటీ కనిపిస్తోంది. మరికొందరు ఆశిస్తున్నా.. పార్టీ ఈ ఇద్దరినే ప్రధాన పోటీదారులుగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

● వనపర్తి నుంచి లక్కాకుల సతీష్, సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్, ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. మేగారెడ్డి సతీష్‌కు మద్దతుగా ఉండగా.. చిన్నారెడ్డి కిరణ్‌కుమార్ లేదా రాజేంద్రప్రసాద్‌కు అండగా ఉన్నారు. అయితే రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం కొనసాగుతున్నందున కిరణ్‌వైపు అవకాశాలు ఉంటాయి. అయితే వర్గపోరు ఉన్నచోట ఎమ్మెల్యేల వైపు పార్టీ దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో కనీసం మూడు డీసీసీలు ఎమ్మెల్యేలకే కట్టబెట్టే అవకాశం ఉంది.



మహబూబ్‌నగర్‌లో కలెక్టివ్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవి, రచయిత డాక్టర్ అందెశ్రీ(ఫైల్)



కవి అందెశ్రీకి నివాళి అర్పిస్తున్న రాఘవాచారి, రాజేందర్‌రెడ్డి

అందెశ్రీ యాదిలో...

» పాలమూరుతో విడదీయరాని అనుబంధం
» 'జయజయహే' గీతాలాపనకు 3 ప్రపంచ రికార్డులు
» ఆయన మృతికి ప్రజాప్రతినిధులు, అభిమానుల సంతాపం

మహబూబ్‌నగర్ న్యూటౌన్/ జడ్చర్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' గీత రచయిత డాక్టర్ అందెశ్రీ సోమవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని యాది చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచించిన 'జయజయహే తెలంగాణ' గీతం మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు ప్రపంచ రికార్డులను నమోదు చేసుకున్నది. పాలమూరు నగరానికి చెందిన ప్రముఖ నృత్య దర్శకుడు మెట్టుకాడి శ్యాం ఆధ్వర్యంలో 2015లో 2015 మందితో ఆ గీతాన్ని ఆలపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో పాటు, గిన్నిస్ బుక్, తెలుగు బుక్, వండర్ బుక్ రికార్డులను సొంతం చేసుకున్నది. విషయాన్ని తెలుసుకున్న అందెశ్రీ స్వయంగా పాలమూరుకు వచ్చి, మెట్టుకాడి శ్యాంను అభినందించారు. అలాగే ఉద్యమ సమయంలో పలుమార్లు ఆయన జిల్లా కేంద్రానికి వచ్చారు. కలెక్టివ్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే మొదటి సారి 2007లో జడ్చర్ల మునిసిపాలిటీలోని బాదేపల్లి మార్కెట్ యార్డులో నిర్వహించిన తొలి 'ధూంధాం'లో ఆయన పాటలు పాడి జనాన్ని ఉర్రూతలూగించారు. అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.

నివాళి అర్పించిన ప్రముఖులు

హైదరాబాద్‌లోని లాలాపేటలో ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో అందెశ్రీ పార్థివదేహానికి సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళి అర్పించారు. పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి, టీజేఏసీ మాజీ చైర్మన్ జి.రాజేందర్ రెడ్డి నివాళి అర్పించారు. అందెశ్రీ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అందెశ్రీ మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి తీరని లోటని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన కవులు, రచయితలు భీంపల్లి శ్రీకాంత్, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, పల్లెర్ల రామ్మోహన్‌రావు, వలపట్ల సుబ్బయ్య, కే.లక్ష్మణ్ గౌడ్, శాంతారెడ్డి, వనజ తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

పోకిరీలకు షీటీమ్ కౌన్సెలింగ్

మహబూబ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆరుగురు పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న షీటీమ్ బృందాలు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు సోమవారం హాట్‌స్పాట్‌లలో నిఘా ఉంచిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని గంగాపురం జడ్పీహెచ్ఎస్, నగరంలోని పోలీస్‌లైన్ పాఠశాల, పిల్లలమర్రి, క్రిష్టియన్‌పల్లి బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

నిధులొచ్చాయ్..

» పాఠశాలల్లో క్రీడావసరాలకు 50 శాతం మంజూరు



పేట క్రీడామైదానంలో క్రీడాకారులు

నారాయణపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దే సంకల్పంతో సర్కారు పాఠశాలలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం 50 శాతం విడుదల చేస్తూ ఉత్తర్వులు ఆర్‌సీ నెంబరు 2191ను జారీ చేసింది. సెప్టెంబరు 19న ఉత్తర్వులు జారీ కాగా, వారం రోజుల కిందట నిధులు వచ్చాయని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు సోమవారం ధ్రువీకరించారు. ఉమ్మడి జిల్లాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలకు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను క్రీడా సామగ్రి కోసం వెచ్చించాల్సి ఉంది. క్రీడా పరికరాల కోసం ఇచ్చే నిధులు 50 శాతం మాత్రమే విడుదల చేయడం వల్ల కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదురవుతుందనే వాదన పీఈటీల్లో నెలకొంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 2024 పాఠశాలలలకు గాను రూ. 2,10,85,000 అవసరం ఉన్నట్లు ప్రతిపాదించగా, ఇందులో 50 శాతం నిధులు రూ.1,05.43,000 మంజూరు చేసింది.

పాఠశాలలకు మంజూరైన 50 శాతం క్రీడా అవసరాల నిధులు ఇలా..

జిల్లాలు	పాఠశాలలు	ప్రతిపాదించింది	50 శాతం మంజూరైనవి
జోగుళాంబ గద్వాల	288	31.00 లక్షలు	15.50 లక్షలు
మహబూబ్‌నగర్	416	43.75 లక్షలు	21.88 లక్షలు
నాగర్‌కర్నూల్	641	64.50 లక్షలు	32.25 లక్షలు
నారాయణపేట	307	30.30 లక్షలు	15.15 లక్షలు
వనపర్తి	372	41.30 లక్షలు	20.65 లక్షలు
మొత్తం	2024	210.85 లక్షలు	105.43 లక్షలు

వైభవంగా మాసకల్యాణం



బీచుపల్లి కోదండరామాలయంలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు

చారకొండ/ఎర్రవల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారికి మాసకల్యాణం నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకొని పునర్వసు నక్షత్రం సందర్భంగా ఆలయ చైర్మన్ ఢేరం రామశర్మ, ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం స్వామి వారికి ఆలయ అర్చకులు మాస కల్యాణం జరిపించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనలు జరిపించారు. హైదరబాద్‌లోని మన్నెగూడకు చెందిన పగిడిమర్రి సునిల్ శర్మ, శ్యామల దంపతులు స్వామి వారికి మాస కల్యాణం జరిపించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మేనేజర్ నిరంజన్, అర్చకులు ఢేరం మురళీధర్‌శర్మ, ఢేరం లక్ష్మణశర్మ, ఢేరం అనంతరామశర్మ, ఢేరం కోదండరామశర్మ, భక్తులు పాల్గొన్నారు.

బీచుపల్లిలో..

జోగుళాంబ గద్వాల జిల్లా బీచుపల్లి కోదండ రామాలయంలో సోమవారం సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు భువనచంద్ర, దత్తుస్వామి, భానుమూర్తిలు కల్యాణం జరిపించారు. భక్తులకు గోపల్‌దిన్నె మాజీ సర్పంచ్ సత్యం అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ మేనేజర్ సురేందర్ తెలిపారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఇంటర్ విద్యార్థి మృతి

» న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ఆందోళన



నవీన్ కుమార్ (ఫైల్)



మార్చురీలో విద్యార్థి మృతదేహాన్ని చూసి రోదిస్తున్న బాధిత తల్లిదండ్రులు

కొత్తకోట/వనపర్తి వైద్యవిభాగం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మైనార్టీ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో జరిగింది. అమడబాకుల గ్రామ శివారులోని ఓ ప్రైవేటు భవనంలో దేవరకద్ర మైనార్టీ జూనియర్ కళాశాల కొనసాగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన నవీన్ కుమార్ (17) ఈ విద్యా సంవత్సరం సీఈసీ మొదటి సంవత్సరం కోసం కళాశాలలో చేరాడు. ఆదివారం మధ్యాహ్నం భోజన అనంతరం మిత్రులతో కలిసి బయటకు వెళ్లాడు. కొంత దూరం వెళ్లాక తిరిగి వెళదామని మిత్రులు చెప్పగా నవీన్ కుమార్ మాత్రం కాలువ వద్దకు కాలకృత్యాల కోసం వెళ్లాడు. దీంతో వెంట వెళ్లిన మిత్రులు కళాశాలకు వచ్చారు. రాత్రి అయినా నవీన్ కుమార్ కాలేజీకి రాకపోవడంతో విషయం సిబ్బందికి చెప్పారు. కళాశాల బయట ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సమీపంలో ఉన్న కాలువ వెంట వెతుకగా మృతదేహం కనిపించగా పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కళాశాల అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మృతి చెందాడని విద్యార్థి తల్లిదండ్రులు లావణ్య, మంద విష్ణు ఆరోపించారు. విషయం తెలుసుకున్న డివిజనల్ లెవెల్ కోఆర్డినేటర్ ఖాజా బహద్దూర్, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి అబ్జలోద్దీన్, మైనార్టీ స్కూల్ విజిలెన్స్ అధికారులు జహీర్, మసూద్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ షాహ అంజుతో మాట్లాడి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.

విద్యార్థి, ప్రజా సంఘాల ఆందోళన

అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టారు. దీంతో ఆసుపత్రికి చేరుకున్న ఆర్డీవో సుబ్రమన్యం, మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి అఫ్జలుద్దీన్‌లు మాట్లాడుతూ విద్యార్థి కుటుంబానికి లక్ష రూపాయలు అందజేస్తామని, కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాలేజీ ప్రిన్సిపాల్, సెక్యూరిటీ గార్డును తక్షణ మే సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నకేశవులు మాదిగ, పరశురాం మాదిగ, విద్యార్థి సంఘాల నాయకులు శివనాయక్, పీడీఎస్‌యూ, ఏబీవీపీ, బీఆర్ఎస్‌వీ నాయకులు, సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఎండీ జబ్బార్ పాల్గొన్నారు.

రోటవేటర్‌లో పడిన బాలుడు..



శ్రీచిత్రి(ఫైల్)

బల్మూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యాబుద్ధులు నేర్చుకొనే బాలుడు ప్రమాదవశాత్తు వ్యవసాయానికి ఉపయోగపడే రోటవేటర్‌లో పడి మృతి చెందిన సంఘటన సోమవారం నాగర్‌కర్నూలు జిల్లా బల్మూరు మండలంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండనాగుల గ్రామానికి చెందిన కర్రె ఉషమ్మ, స్వామి దంపతుల రెండవ సంతానమైన బాలుడు శ్రీచిత్రి (12) స్థానిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఇదే గ్రామానికి చెందిన రైతు రామచంద్రయ్య గౌడ్ వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ రోటవేటర్‌తో డ్రైవర్ మహేశ్ సోమవారం పొలం పనులు చేపట్టాడు. డ్రైవర్‌తో బాలుడు శ్రీచిత్ర సన్నిహితంగా ఉంటూ రోటవేటర్‌పై ఎక్కి కూర్చున్నాడు. ప్రమాదవశాత్తు రోటవేటర్‌లో పడి బాలుడు మృతి చెందాడు. విషయం పోలీసులకు తెలవడంతో మృతదేహాన్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ రాజేందర్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని, బాలుడు రోటవేటర్‌లో ప్రమాదంలో ఉన్నప్పుడు బయటకు తీసి పొలం చివర్లో వేశారని, ప్రమాదాన్ని గుర్తించి ఆసుపత్రికి తరలించకుండా ఆలస్యం చేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్వీపర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

» సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, స్వీపర్లు

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్స్ స్వీపర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్వీపర్ల వేతనాలను చెల్లించడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డి.వెంకటయ్యగౌడ్, అధ్యక్షుడు ఎండీ.రజాక్, ప్రధాన కార్యదర్శి ఎండీ.ఖాజామైనొద్దీన్, నాయకులు ఆంజనేయులు, అలివేల, బాలస్వామి, రామస్వామి, బుచ్చన్న పాల్గొన్నారు.

పోలీసు పీఆర్‌వోలకు మూడ్రోజుల ప్రత్యేక శిక్షణ

మహబూబ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని పోలీస్ పీఆర్‌వోలకు హైదరాబాద్‌లో మూడ్రోజుల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో సోమవారం నుంచి ప్రారంభమైన శిక్షణ తరగతులకు తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ ప్రారంభించారు. ఐజీపీ రమేశ్‌రెడ్డి, ఐపీఎస్ రక్షితమూర్తి, అసోసియేషన్ అధ్యక్షుడు గోపిరెడ్డి పాల్గొన్నారు.

కర్ణభేరి పగిలేలా విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

» శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలలో సంఘటన
» ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
» పాఠశాల ఆవరణలో ఆందోళన చేసిన బాధిత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు



ఉపాధ్యాయుడు చితకబాదడంతో తీవ్రంగా గాయపడిన విద్యార్థి సిద్దార్థచారి

జడ్చర్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కర్ణభేరి పగిలేలా విద్యార్థిని ఓ ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్నది. శుక్రవారం సంఘటన జరుగగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఆవరణలో సోమవారం ఆందోళన చేయడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలోని నరసింహారావు కాలనీకి చెందిన బొడ్డుపల్లి రాజు తన కుమారుడు సిద్దార్థచారిని జడ్చర్ల సమీపంలోని శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతిలో చేర్పారు. తరగతి గదిలో వెనుక బెంచ్ వద్ద నుంచి నోటు పుస్తకం తీసుకురావడానికి వెళ్లినందుకు పాఠశాలలోని గణితం ఉపాధ్యాయుడు నాగరాజు ఈ నెల 7న సిద్దార్థచారి ఎడమ చెవిపై పలుమార్లు కొట్టాడు. దీంతో చెవిలో నుంచి రక్తం కారడంతో పాటు తీవ్రమైన నొప్పి వచ్చింది. పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం మాత్రం ప్రథమ చికిత్స కూడా చేయించలేదు. జరిగిన సంఘటనను ఫోన్ ద్వారా తన తల్లిదండ్రులకు సిద్దార్థ చెప్పాడు. మరుసటి రోజు ఈ నెల 8వ తేదీన ఉదయం పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు సిద్దార్థచారిని చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షలు నిర్వహించి, చెవిలో కర్ణభేరి దెబ్బతిన్నదని వెల్లడించారని తెలిపారు. దీంతో సోమవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న బాధితులు బైఠాయించారు. తమ కుమారుడు గాయమైన చెవితో మాటలను వినలేడని, మిషన్ వాడాల్సిన దుస్థితికి తీసుకువచ్చేలా ఉపాధ్యాయుడు నాగరాజు గాయపరిచారని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సమాధానమిస్తూ ఉపాధ్యాయుడు నాగరాజును విధుల నుంచి తొలగించామని చెప్పారు. అయినా అటుగా ఉపాధ్యాయుడు రావడంతో బాధితులు అతనిపై చెయ్యి చేసుకున్నారు. ఏబీవీపీ, ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కూడా ఆందోళన నిర్వహించారు. తమ కుమారుడిని చితకబాదిన ఉపాధ్యాయుడు నాగరాజు, జరిగిన సంఘటనను గోప్యంగా ఉంచి విద్యార్థికి చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం వహించిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు.

అంగన్‌వాడీల్లో కుళ్లిన గుడ్లు



గాజులపేట అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన గుడ్లు

మహబూబ్‌నగర్ రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల పౌష్టిక ఆహారం కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు బాలామృతం, గుడ్లు పంపిణీ అవుతాయి. అయితే, ఉడికించిన కుళ్లిపోయి దుర్వాసనతో కూడిన గుడ్లు మహబూబ్‌నగర్ మండలం గాజులపేట అంగన్‌వాడీ కేంద్రం-2లో దర్శనమిచ్చాయి. సోమవారం 'ఆంధ్రజ్యోతి' పరిశీలించగా, కుళ్లిన గుడ్లు కంటపడ్డాయి. ఉడికించిన గుడ్లను అంగన్‌వాడీ టీచర్ తొలిచి చూడగా మొత్తం కుళ్లిపోయి.. నలుపురంగులో దుర్వాసనతో ఉన్నాయి. సూపర్‌వైజర్‌కు సమాచారం ఇవ్వగా, గుడ్లు చిన్నారులకు ఇవ్వ కూడదని సూచించారని తెలిపారు. సూపర్‌వైజర్ స్వరూపరాణిని ఫోన్‌లో సమాచారం కోరగా, మంచిగా లేని వాటిని తిరిగి పంపను న్నట్లు చెప్పారు. ఈ నెల మొదటివారంలో వచ్చిన గుడ్లు మాత్రం ఇలా ఉన్నాయని సమాధానం ఇచ్చారు. కాగా, వారం రోజుల నుంచి గుడ్లు అందడం లేదని చిన్నారులు తెలిపారు.

క్రైం కార్నర్

పాము కాటుతో రైతు మృతి



జయరాములు (ఫైల్)

పెబ్బేరు రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలంలోని పాతసూగూరు గ్రామానికి చెందిన రైతులు కుమ్మరి జయరాములు (44) పాముకాటుతో మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం పొలం పనుల్లో ఉండగా పాము కాటేసింది. ఈ విషయాన్ని బంధువులు వెంకటస్వామి, వసుంధరలు అతడి భార్య పద్మావతికి ఫోన్ చేసి చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు పొలానికి చేరుకొని వెంకటస్వామిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. జయరాములుకు భార్యతో పాటు, కుమార్తె రిషిక, కుమారుడు వరుణ్‌తేజ్ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యుగంధర్‌రెడ్డి తెలిపారు.

పశువుల కొట్టం దగ్ధం



పూర్తిగా కాలిపోయిన కొట్టం

హన్వాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఓ పశువుల కొట్టం అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. గ్రామానికి చెందిన కొండ కృష్ణయ్య కొడుకు శ్రీహరి ఆదివారం రాత్రి పొలం వద్దనున్న కొట్టంలో పశువులను కట్టేసి ఇంటికి వెళ్లాడు. అయితే అంతకు ముందు వేసుకున్న చలిమంట నుంచి నిప్పురవ్వలు పడి కొట్టానికి మంటలు అంటుకున్నాయి. అదే సమయానికి పంట కాపలాకు తిరిగి వచ్చిన శ్రీహరి, చుట్టుపక్కల రైతులతో మంటలను ఆర్పేందుకు యత్నించారు. ఫలితం లేకపోవడంతో కొట్టంలోని ఆవు, గేదె, దూడలను బయటకు తీసుకురావడంతో వాటికి ప్రాణాపాయం తప్పింది. ఆ సమయంలో గాయపడిన శ్రీహరిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో దాదాపు లక్ష రూపాయల ఆస్తినష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపాడు.

పెదరిపాడ్ గుట్టల్లో చిరుతల సంచారం

» భయాందోళనల్లో సమీప గ్రామాల ప్రజలు



గుట్టలపై కనిపించిన చిరుతలు, ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ కమాలొద్దీన్

మద్దూర్, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా, మద్దూర్ మండల పరిధిలోని పెదరిపాడ్ గుట్టల్లో చిరుతల సంచారం సమీప గ్రామాల ప్రజలను హడలెత్తిస్తోంది. సోమవారం గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లిన రైతులకు గుట్టపై ఒకే సారి రెండు చిరుతలు కన్పించడంతో భయాందోళనలకు గురై, ఇళ్లవైపు పరుగులు తీశారు. ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫారెస్టు రేంజ్ అధికారి కమాలొద్దీన్, బీట్ అధికారి లక్ష్మణ్‌లు పెదిరిపాడ్‌కు చేరుకొని గుట్ట పరిసరాల్లో చిరుత ఆనవాళ్లను పరిశీలించారు. మంగళవారం ఉదయం బోను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లి, లక్కాయపల్లి. మల్కిజాదరావుపల్లి, దుప్పడ్‌గట్టు తదితర ప్రాంతాల్లో చిరుతలు కనిపించాయి. రెండు చిరుతలు అనుమానాస్పదంగా మృత్యువాత పడ్డాయి.

100 గ్రాముల గంజాయి పట్టివేత



స్వాధీనం చేసుకున్న గంజాయి, పట్టుబడిన నిందితుడితో అధికారులు

మన్ననూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. గంజాయి విక్రయిస్తున్న రామావత్‌కిషన్ అనే యువకుడిని అరెస్టు చేశారు. అతడి నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ సతీశ్‌కుమార్ తెలిపారు. గంజాయి తాగే వారి వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది నవీన్ కుమార్, ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

సత్తా చాటిన పెద్దజట్రం యువకుడు

» రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో స్వర్ణపతకం



సాధించిన స్వర్ణపతకంతో క్రీడాకారుడు, కానిస్టేబుల్ కుర్వ వీరేశ్

ఊట్కూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, ఊట్కూరు మండలంలోని పెద్దజట్రం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కుర్వ వీరేశ్ జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. పోలీస్‌శాఖలోని స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న వీరేశ్ ఈనెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని కులీకుతుబ్‌షా స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. 92 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీ యస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాజీ సభ్యుడు కిరణ్‌కుమార్, బీజేపీ నాయకులు ఆయనను అభినందించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

» అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు

కల్వకుర్తి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో, సోమవారం క్రీడాపోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ 14, 16 ఏళ్లలోపు బాలికల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు పరుగు, లాంగ్‌జంప్, హైజంప్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు ప్రభుత్వ పర్యవేక్షకులుగా బానోతు రవీందర్, లిక్కితేజ, హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి అంజయ్య హాజరయ్యారు. ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, బాలయ్య, నాయకులు భీమయ్య, చంద్రశేఖర్, మల్లేశ్, హరికుమార్, మల్లేశ్‌యాదవ్, ముత్యంయాదవ్ పాల్గొన్నారు.

అరకొర సేవలు

పీహెచ్‌సీలో నిర్లక్ష్యధోరణి

» మధ్యాహ్నం 2 గంటలకే వెళ్లిపోతున్న వైద్య సిబ్బంది

» రోగులతో దురుసుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు



వడ్డేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వడ్డేపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండేందు కు జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దూరంగా ఉండటం, రోడ్డు అధ్వానంగా ఉండటంతో నానా ఇబ్బందులు పడుతూ ఆస్పత్రికి వెళుతున్నారు. అక్కడ సిబ్బంది లేకపోవడంతో రోగుల ఇక్కట్లు వర్ణనా తీతం. మధ్యాహ్నం 2 గంటలకే వైద్య సిబ్బంది ఇళ్లకు వెళ్తుండటం గమనార్హం.

ఆస్పత్రికి ఒక అటెండర్ మాత్రమే దిక్కు. రోగులకు హెల్త్ అసిస్టెంట్ మందులు ఇస్తున్నాడు. రోగుల పట్ల కొందరు వైద్యులు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్లు సమాచారం. అలాగే రోగులకు మందులు బయటకు రాసిస్తున్నారు. దీనికి తోడు ఆస్పత్రి ఆవరణ చుట్టూ పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో విషసర్పాలు ఆస్పత్రిలోకి వస్తున్నాయి. ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల శాంతినగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఇలాంటి ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాలపై ఉన్నతాధికారులు దృష్టి సా రించాలని రోగులు కోరుతున్నారు.

పీహెచ్‌సీ వైద్యుడి వివరణ..

కాగా, ఈ విషయం గురించి పీహెచ్‌సీ వైద్యుడు లక్ష్మణ్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, తాను రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉన్నాను.. ఆస్పత్రిలో టాబ్లెట్లను ఎవరు కాల్చివేశారన్న విషయాలపై స్పష్టత లేదన్నారు. ఏదైనా ఉంటే తాను పైఅధికారులకు సమాధానం చెప్పుకుం టానని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.

టాబ్లెట్లను కాల్చివేసిన వైద్య సిబ్బంది

వడ్డేపల్లి పీహెచ్‌సీ ఆవరణలో రోగులకు ఇచ్చే టాబ్లెట్లను వైద్య సిబ్బంది కాల్చివేశారని రోగులు వాపోయారు. ఎక్స్‌పైరీ డేట్ అయిందా? లేక పైఅధికారులు తనిఖీకి వచ్చి ఎందుకు ఇవ్వట్లేదని అడుగుతారనే ఉద్దేశంతోనే వీటిని కాల్చివేసి ఉంటారని రోగులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పీహెచ్‌సీలో చికిత్స చేయించుకు న్న రోగులకు టాబ్లెట్లు ఇవ్వకుండా బయటికి రాసి ఇస్తున్నారని వాపోతున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాను



వడ్డేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సక్రమంగా ఉండటం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాను. నాలుగైదు సార్లు మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వెళితే ఒక అడెంటర్ తప్ప వైద్య సిబ్బంది ఉండరు. మందులు కూడా బయట తెచ్చుకొని సూదులు వేయించుకుంటున్నాను. డాక్టర్‌తో సహా మిగతా వైద్య సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

\- నాగరత్నం, పైపాడు

మూడుసార్లు వెళ్లాను



కుక్క కరిస్తే మూడుసార్లు వైద్యశాలకు వెళితే డాక్టర్లు పట్టించుకోలేదు. ఉదయం కనిపించి న సిబ్బంది మధ్యాహ్నం తర్వాత ఒక్కరు కూడా కనిపించరు. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది లేకపోవడంతో శాంతినగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రులకు రోగులు వెళుతున్నారు. నాయకులకు, పేపరోళ్లకు చెబితే వైద్యులు ఒక రకంగా చూస్తున్నారు. ఇక్కడ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

\- రవి, వడ్డేపల్లి

వక్తృత్వ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

» జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి కేశవర్ధన్‌కు ప్రశంసాపత్రాన్ని ఇస్తున్న డీఈవో, ప్రధానోపాధ్యాయుడు

మల్దకల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి కేశవర్ధన్ సత్తా చాటాడు. టీశాట్, తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి అతడికి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందించారు. జ్ఞాపికను ప్రశంశా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రధానోపాధ్యాయుడు నరేశ్ తెలిపారు.

రాణించిన జిల్లా మహిళా జట్టు

» రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం

» అభినందించిన ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్



ఉమ్మడి జిల్లా మహిళా జట్టుతో ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్, చిత్రంలో ప్రతినిధులు, పీడీలు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో ఉమ్మడి జిల్లా మహిళా జట్టు రాణించి, ద్వితీయ స్థానంలో నిలిచింది. జగిత్యాలలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్స్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో ఉమ్మడి మహిళా జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు క్రీడాకారిణులను ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌పీ వెంకటేశ్ అభినందించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు రాఘవేందర్, నాగరాజు, పీడీలు గజానంద్, భానుకిరణ్, సరిత, కోచ్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆత్మకూరు విద్యార్థులు

ఆత్మకూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఆత్మకూరు మినీ స్టేడియం క్రీడాకారులు ఎంపికైన ట్లు సోమవారం వాలీ బాల్ కోచ్ ఖాదర్ తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సీనియ ర్ వాలీబాల్ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచి సమీనా బేగం, అనూష, ఐశ్వర్య, శిరీషలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

ప్రతిభ కనబరిచిన ఈ క్రీడాకారులు ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు మల్కాజిగిరిలో జరిగే వాలీబాల్ పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

ఉత్సాహంగా ఖోఖో జట్ల ఎంపిక



బాలానగర్ బాలికల జట్టుకు కప్పు అందిస్తున్న ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శారదాబాయి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియంలో సోమవారం నిర్వహించిన అండర్-14 ఖోఖో బాల, బాలికల జట్ల టోర్నీ కమ్ సెలక్షన్లు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి. కార్యక్రమానికి ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. టోర్నీలో విజేతలుగా నవాబ్‌పేట (బాలురు), బాలనగర్ (బాలికలు), రన్నర్‌గా కొయిలకొండ (బాలురు), మహ్మదాబాద్ (బాలికలు) జట్లు నిలిచాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో పీడీలు దూమర్లనిరంజన్, జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, మోగులాల్, నాగరాజు, రాజవర్ధన్‌రెడ్డి, బాలరాజ్, రాంకళ్యాణ్, గజానంద్, అబ్దుల్లా, శంకర్‌నాయక్, మేరిపుష్ప పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీలో ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, కోస్గిలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీలో జిల్లా కేంద్రంలోని మహర్షి పాఠశాల విద్యార్థులు వేదశ్రీ, అక్షర ప్రతిభ చాటారు.

ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మొదలైంది

» యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

» 'ఆంధ్రజ్యోతి' కథనంతో వారం రోజులు బంద్

» ఆదివారం అర్ధరాత్రి వేళ సమీప గ్రామాలకు తరలింపు

» ఆ తర్వాత టిప్పర్లలో అక్రమ రవాణా



అన్నారెడ్డి వాగు సమీపంలో నిల్వ ఉన్న ఇసుక డంపులు

మహమ్మదాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా మళ్లీ మొదలయ్యింది. మండలంలోని అన్నారెడ్డిపల్లివాగు, కంచిపల్లి శివారుల నుంచి సాగుతున్న ఇసుక దందాపై ఈనెల 1వ తేదీన 'పగలు తోడివేత - రాత్రి తరలింపు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీంతో వారం రోజుల పాటు దందాను నిలిపివేసిన అక్రమార్కులు మళ్లీ ఇసుక అక్రమ రవాణాను మొదలు పెట్టారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత అన్నారెడ్డిపల్లి వాగు నుంచి దాదాపు 10 టిప్పర్ల ఇసుకను అక్రమంగా తరలించారు. ఆ టిప్పర్లు మహమ్మదాబాద్ శివారు దాటేవరకు వరకు ఓ కారులో కొందరు ముందు వెళ్లి లైన్ క్లియర్ చేసినట్లు సమాచారం. వాగు సమీపంలో ఇంకా ఇసుక డంపులున్నాయి.

అధికారుల కనుసన్నల్లోనే !

ఇసుక అక్రమ రవాణా రెవెన్యూ, పోలీసు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న విమర్శలున్నాయి. ఎవరైనా పట్టుకుంటే నామమాత్రపు కేసు నమోదు చేసి, జరిమానా వేసి వదిలిపెడ్తామని వారే చెప్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ విషయం తహసీల్దార్‌కు తెలియకుండా కింది స్థాయి అధికారులు, ఉద్యోగులే వ్యవహారం నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ అధికారులు టీజీఎండీసీలు హెచ్చరించినా పెద్దగా ఫలితం ఉండటం లేదు.

కఠిన చర్యలు తీసుకుంటాం



విద్యాసాగర్, తహసీల్దార్ : ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుటాం. జిల్లా స్థాయి మైనింగ్ అధికారులు ఇటీవల అన్నారెడ్డిపల్లి వాగు వద్ద ఉన్న ఇసుక డంపులను సీజ్ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై మండలానికి చెందిన కొందరు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోనూ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై నిఘా పెట్టాం.

12న ఉమ్మడి జిల్లా చెస్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లా చెస్ బాల, బాలికల జట్లను ఈ నెల 12న ఎంపిక చేయనున్నట్లు ఎస్‌జీఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి శారదాబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అండర్-14, 17 క్రీడాకారులు బోనఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్ అండర్-19 క్రీడాకారులు పదవ తరగతి మెమో, ఆధార్‌జిరాక్స్‌తో ఉదయం 9 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో రిపోర్టు చేయాలని కోరారు. అలాగే ఉమ్మడి జిల్లా బాల, బాలికల అండర్-19 ఖోఖో జట్ల ఎంపికలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు పదవ తరగతి మెమో, బోనఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఉదయం 9 గంటలకు పాలమూరు స్టేడియం మైదానంలో పీడీ మోగులాల్‌కు రిపోర్టు చేయాలని సూచించారు.

భోజనం సరిగా పెట్టడంలేదని ఫోన్‌కాల్స్

» ఫేక్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ నుంచి బెదిరింపులు

» హాస్టల్ వార్డెన్ల నుంచి డబ్బులు డిమాండ్

గద్వాల క్రైం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాలలో విద్యార్థులకు భోజనం సరిగా పెట్టడంలేదని కొందరికి, డబ్బులు ఇవ్వాలని మరికొందరికి ఫోన్‌లో బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ ఫేక్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్‌పై సోమవారం గద్వాల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వార్డెన్‌లు ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు సుజాత తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

'నేను స్టేట్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ నారాయణరావును మాట్లాడుతున్నా.. మీరు విద్యార్థులకు సరిగా ఫుడ్ పెట్టడంలేదని, మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని' బెదిరింపు ఫోన్‌కాల్స్ వార్డెన్‌లకు వచ్చాయి. అయితే, మొదట నిజమే అనుకొని 'సార్.. మీరు వచ్చి ఆహార పదార్థాలను పరిశీలించాలని' వార్డెన్లు చెపుతున్నా వినకుండా మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని దబాయించాడు. ఈ విషయంపై కొంత అనుమానంతో ఉన్న వార్డెన్ సుజాత కొంచెం గట్టిగా మాట్లాడటంతో అవతలి వ్యక్తి ఫోన్ కట్ చేశాడు. అంతేగాక రామాపురానికి చెందిన వార్డెన్ హేమచంద్రకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడని, ఓ నెంబర్ ఇచ్చి ఆ నెంబర్‌కు డబ్బులు పంపాలని చెప్పాడు. అయితే తమకు వచ్చిన ఫోన్‌కాల్ ఫేక్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ అని గ్రహించి వెంటనే సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుజాత, వార్డెన్లు పవన్, నర్సింహులు, శ్రీనివాసులు, రామకృష్ణ, మధు, సుధీర్‌గౌడు, పద్మ తదితరులు ఉన్నారు.

వైభవంగా భవానీమాత రథోత్సవం

గట్టు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, గట్టు మండల కేంద్రంలో అంబా భవానీ మాత జాతర వైభవంగా కొనసాగుతోంది. అందులో భాగంగా ఆదివారం రాత్రి 11.30 గంటల తర్వాత రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవమూర్తిని రథంపై ఉంచారు. అనంతరం భక్తులు రథాన్ని గ్రామచావిడి వరకు లాగారు. ఉత్సవాన్ని తిలకించేందుకు ఈ సందర్భంగా గట్టు ఎస్ఐ కేటీ మల్లేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హన్మంతునాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు శ్యామల, ఎన్‌హెచ్‌పీఎస్ చైర్మన్ రంజిత్‌కుమార్‌తో పాటు నాయకులు దర్శించుకున్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులిస్తే చర్యలు


» ఔషధ నియంత్రణ శాఖ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్‌కుమార్



జడ్చర్లలోని ఓ దుకాణంలో మందులను తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇస్తే చర్యలు తప్పవని మెడికల్ దుకాణాల యజమానులకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లాలోని జడ్చర్ల, నారాయణపేట, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో 10 మెడికల్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. షాపుల్లో స్టాక్ రిజిస్టర్లు, రికార్డులు, కొనుగోలు, విక్రయాల వివరాలను పరిశీలించారు. లైసెన్స్ నిబంధనలు ఆరా తీశారు. అనంతరం ఏడీ మా ట్లాడుతూ జీవన్‌ధార, ప్రధాన మంత్రి ఔషధ స్టోర్స్‌లలో జనరిక్ మందులు ఉంటాయని, అక్కడ అతి తక్కువ ధరకే మందులు దొరుకుతాయని చెప్పారు. జనరిక్ మందులపై దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని అన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సదా మీ సేవలో..



అచిరకాలంలోనే ఆశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి

గద్వాల జిల్లా	: 9985404383
మహబూబ్‌నగర్ జిల్లా	: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా	: 8374394441
నారాయణపేట జిల్లా	: 9985456557
వనపర్తి జిల్లా	: 9010937550

పత్రిక పంపిణీలో ఏవైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.

సర్క్యులేషన్ మేనేజర్ : 9985411170

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వ్యవసాయ అభివృద్ధికి కృషి

● మండల వ్యవసాయాధికారి రహమాన్



మరికల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని మండల వ్యవసాయాధికారి రహమాన్ అన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

మండలంలో ఏఏ పండ్ల తోటలపై రైతులు ఆసక్తి చూపుతున్నారు?

ఆయిల్ పామ్, మామిడి, డ్రాగన్‌ఫ్రూట్ తోటలు ఉన్నాయి. ఆయిల్ పామ్‌పై రైతులు అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆయిల్ పామ్ తోటలకు ఎంత సబ్సిడీ వస్తుంది. కాపు ఎన్నేళ్లకు వస్తుంది?

ఎస్సీ, ఎస్టీ రైతులకు 95 శాతం, ఇతరులకు 50 శాతం సబ్సిడీ వస్తుంది. నాలుగు సంవత్సరాలకు కాపు వస్తుంది.

వానాకాలంలో రైతులు ఎక్కువగా ఏ పంటలు సాగు చేశారు?

పత్తి, వరి ఎక్కువగా సాగు చేశారు.

రబీలో రైతులు ఎలాంటి పంటలు వేసుకోవాలి?

వేరుశనగ, పొద్దుతిరుగుడు, ఆముదం, పంటలు వేసుకోవాలి. రైతులు పంట మార్పిడి చేస్తు పంటలు వేసుకోవాలి.

యంత్రాలు, ఎరువులపై ఏమైనా సబ్సిడీ ఉందా?

ప్రస్తుతం ఎలాంటి వాటిపై సబ్సిడీ లేదు.

పేట యార్డులో
ధాన్యం క్రయ విక్రయాలు

నారాయణపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం ధాన్యం విక్రయానికి వచ్చింది. ధాన్యం ధరలు ఈ విధంగా ఉన్నాయి.

ధాన్యం	క్వింటాల్	గరిష్ట	కనిష్ట (రూపాయలలో)
వడ్లు హంస	551.40	2,739	1,750
వడ్లు సోన	1096.20	2,376	1,901

న్యూస్ బాక్స్

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

● ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈనెల 15న జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల సమ్మతితో తక్కువ ఖర్చుతో కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలు, డ్రంకెన్ డ్రైవ్, చెక్‌బౌన్స్, బ్యాంకు రికవరీ వంటి కేసుల్లో రాజీ కుదుర్చుకోవచ్చని వివరించారు. కోర్టుల్లో కేసులు ఉన్నవారు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

● తహసీల్దార్ రాంకోటి

మరికల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టాలని తహసీల్దార్ రాంకోటి అన్నారు. బాల్య వివాహాల నిరోధంపై సోమవారం మండల సమీకృత భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి బాల్య వివాహ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. అంతకుముందు బాల్య వివాహాలు లేని జిల్లాను నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సిములు, అనిత, నరసింహ, సోమయ్య, అన్ని గ్రామాల మండల సమాఖ్య అధ్యక్షురాలు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు నారాయణతీర్థుల ఆరాధనోత్సవాలు

నారాయణపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట రాఘవేంద్రస్వామి ఆలయంలో మంగళవారం నారాయణతీర్థుల ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ అర్చకుడు నర్సింహాచారి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా విశేష పూజలు, సర్వసేవ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. విద్వాన్ అనిల్‌దేశాయితో ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందని, భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు మెగా వైద్య శిబిరం

మక్తల్‌రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామంలో ఈనెల 12న బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేస్తారని, మక్తల్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కారు బ్యాటరీ చోరీకి యత్నం

మాగనూరు, నవంబరు 10, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్వాట్ గ్రామ సమీపంలో వారం రోజుల క్రితం ప్రమాదానికి గురైన కారును అక్కడే వదిలేశారు. సోమవారం వరి కోత మిషన్‌ను తీసుకువెళ్తున్న ఓ వాహనదారుడు కారులో నుంచి బ్యాటరీని అపహరించేందుకు యత్నించాడు. చూసిన స్థానికులు ఫొటోలు తీయడంతో ఆ వ్యక్తి క్షమించమని చెప్పి బ్యాటరీని తిరిగి కారులో అమర్చి వెళ్లిపోయాడు.

మార్కెట్ వ్యవస్థ అస్తవ్యస్తం

- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు
- తూతూ మంత్రంగా దుకాణాల పన్నుల వసూలు
- చెక్‌పోస్టు వద్ద కన్పించని సిబ్బంది
- పట్టించుకోని ఉన్నతాధికారులు



కోస్గి మార్కెట్ యార్డు కార్యాలయం

కోస్గి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కోస్గి మార్కెట్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వ ఆదాయానికి మార్కెట్ అధికారులు గండి కొడుతున్నారు. కోస్గి మార్కెట్ పరిధిలో కోస్గి, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూర్ నాలుగు మండలాలు ఉన్నాయి. కానీ ఆదాయం మాత్రం శూన్యంగా ఉంది. ఏళ్ల తరబడి కొంతమంది ఒకే చోట పనిచేయడం, వ్యాపారులు ఇక్కడున్న సిబ్బందిని ప్రసన్నం చేసుకొని పన్నులు మింగేస్తున్నారు. అధికారులు తూతూమంత్రంగా పనిచేస్తున్నారు తప్ప పన్నుల వసూళ్లలో నిబంధనలు పాటించడం లేదు. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో కోస్గి మార్కెట్ నుంచి నవాబ్‌పేట మార్కెట్‌కు నిధులు అప్పుగా బదలాయించారు. కాని ప్రస్తుతం కోస్గి మార్కెట్‌కే ఆదాయం లేకుండా చేశారు. అధికారుల తీరు ఇష్టానుసారంగా మారింది. కేవలం మార్కెట్‌లో ఆరుగురం సిబ్బంది మాత్రమే ఉన్నామని.. సిబ్బంది కొరత ఉందని సాకు చెబుతూ అధికారులు తప్పించుకుంటున్నారు. కోస్గి శివారులోని చెక్‌పోస్టు వద్ద సిబ్బంది అసలు కన్పించడం లేదు. చెక్‌పోస్టు తెరిచి వాహనాలు తనిఖీ చేయడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి కోస్గి మార్కెట్‌పై దృష్టి పెట్టి మార్కెట్‌కు ఆదాయం సమకూరేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

కాగా, చెక్‌పోస్టు తెరవకపోవడంపై మార్కెట్ కార్యదర్శి శివశంకర్‌రెడ్డిని 'ఆంధ్రజ్యోతి' సోమవారం ఫోన్‌లో సంప్రదించగా సిబ్బంది ఒకరు తక్కువగా ఉన్నారని, ప్రస్తుతమైతే చెక్‌పోస్టు తెరవడం లేదన్నారు. సీజన్ ప్రారంభమైంది త్వరలో తెరుస్తామన్నారు.

అలాగే, జిల్లా కార్యదర్శి బాలమణిని ఫోన్‌లో సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో డీఈవో గోవిందరాజులు

- డీఈవో గోవిందరాజులు

నారాయణపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాల్య దశ నుంచి విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేటట్లు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.గోవిందరాజులు సూచించారు. సోమవారం నారాయణపేటలో టీశాట్, టీఎస్‌జీహెచ్ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులందరికీ స్థానిక ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలపై ప్రతిభా పాటవ పోటీ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏఎంవో విద్యాసాగర్, సీఎంవో రాజేందర్, మధ్యాహ్న భోజన పథకం జిల్లా ఇన్‌చార్జి యాదయ్యశెట్టి, సెక్టోరల్ అధికారి నాగార్జునరెడ్డి, టీఎస్‌జీహెచ్ఎంసీ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి అంజనేయులు, ఎంఈవోలు బాలాజీ, కృష్ణారెడ్డి, అమీరుద్దీన్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటయ్యగౌడ్, దత్తురావు, రిటైర్డ్ జీహెచ్ఎం జెట్టిరమేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాల ల హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగా, క్విజ్ పోటీల్లో కోటకొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి రిజ్వాన్, వ్యాసరచనలో చిన్నపొర్ల జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ కీర్తన, ఉపన్యాసంలో మొగల్‌మడ్క విద్యార్థి మహేష్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులు ఈనెల 13, 14వ తేదీల్లో టీశాట్ కార్యాలయం హైదరాబాద్‌లో పాల్గొంటారని డీఈవో తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

మక్తల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్‌శెట్టి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు. సోమవారం మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్-14, 17 సంవత్సరాల బాలబాలికల ఎంపికలను వారు ప్రారంభించి, మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం వస్తుందన్నారు. క్రీడల్లో రాణిస్తే విద్య, ఉద్యోగాల్లో క్రీడా కోటలో ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈనెల 12న ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో జరిగే క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఎస్‌జీఎఫ్ పోటీలకు జిల్లా నుంచి 200ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు రాకేష్‌శర్మ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, పీడీలు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, విద్యాసాగర్, ఈశ్వర్, అనంతసేన, భీంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గణేష్‌కుమార్, కోళ్ల వెంకటేష్, శాలం తదితరులున్నారు.

రైతులకు మూడు నెలల్లో పట్టా పాసు పుస్తకాలు



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్

మరికల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సర్వేనెంబరు 449లో సాగు చేసుకుంటున్న రైతులకు మూడు నెలల్లో పట్టా పాసుపుస్తకాలు ఇస్తామని డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి తెలిపినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో గోపాల్ మాట్లాడుతూ 1968లో ఆనాటి ఇందిరాగాంధీ హయాంలో మరికల్ గ్రామంలో 90 కుటుంబాలకు చెందిన నిరుపేదలకు పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ భూమిని నమ్ముకొని బతుకుతున్న రైతు కుటుంబాలకు గత ప్రభుత్వం దౌర్జన్యంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేశారన్నారు. ఎర్రజెండా రైతులకు అండగా నిలబడి పోరాడి భూములను సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, భీమరాజ్, వెంకట్రాములు, మల్లయ్య, గోవర్ధన్, సుదర్శన్, టైషన్ రఘు తదితరులున్నారు.

విద్యార్థులకు స్వెట్టర్ల పంపిణీ



స్వెట్టర్ల పంపిణీ అనంతరం విద్యార్థులతో నాయకులు

ఊట్కూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని మోహెరాజుల్ ఉలుమ్ అరబ్బీ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంఐఎం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఫర్దే మునీర్‌అహ్మద్ ఉచితంగా స్వెట్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచితంగా స్వెట్టర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆంగ్లేయులను తరిమి కొట్టడానికి తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే తండ్రి హైదర్‌అలీతో కలిసి యుద్ధంలో పాల్గొన్నాడని అన్నారు. టిప్పుసుల్తాన్‌ను కొందరు దేశ వ్యతిరేకిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంతకుముందు ఊట్కూర్ మాజీ ఉప సర్పంచ్ పొర్ల రఫీ, ఎంఐఎం మండల అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్‌లు మాట్లాడారు. పాఠశాల హెచ్ఎం ఖుర్షీద్‌అహ్మద్, మౌలానా ఇర్షాద్ అహ్మద్, ఊట్కూర్ ఎంఐఎం నాయకులు వకార్, ఖాజాహుస్సేన్ నగరి ఫయాజ్, చిన్నపొర్ల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 27 ఫిర్యాదులు



సమస్యలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, శ్రీను

నారాయణపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, శ్రీను అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 17 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు అధికారులకు సూచించారు.

ఊట్కూర్ ఎంపీడీవోగా కిశోర్‌కుమార్

ఊట్కూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఊట్కూర్ ఎంపీడీవోగా కిశోర్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్-1లో ఉద్యోగం సాధించిన ఆయన మొదట కృష్ణ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మళ్లీ ఊట్కూర్‌కు బదిలీపై వచ్చారు.

ముగిసిన యోగా పోటీలు

నారాయణపేట టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సోమవారం జిల్లా స్థాయి (ఎస్‌జీఎఫ్) పాఠశాలల అండర్-14,17,19 బాలబాలికల యోగా పోటీలు విజయవంతంగా ముగిశాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు డీఈవో గోవిందరాజులు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలు మంగళవారం మహబూబ్‌నగర్‌లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి యోగా పోటీలో పాల్గొననున్నారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జి.శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎం సురేష్, పీడీలు సాయినాథ్, నర్సింహారెడ్డి, శ్రీధర్‌గౌడ్, రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, అక్తర్, బీరప్ప, యోగా అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థినులను వేధిస్తే చర్యలు

మరికల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులను వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని షీటీమ్ పోలీసులు అన్నారు. సోమవారం ధన్వాడ మండలం కొండాపూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. షీ టీమ్ పోలీసులు బాలరాజ్, చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కొత్తపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. గ్రామానికి చెందిన మరియమ్మకు రూ.56 వేలు, బోయిని రాజుకు రూ.60 వేల చెక్కులను పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజ్, నాగేష్‌గౌడ్, వెంకట్రామ్‌రెడ్డి తదితరులున్నారు.

అందెశ్రీ మరణం పట్ల దిగ్భ్రాంతి

నారాయణపేట టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రచయిత, ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీ రచనలు, పాటలు ప్రజలకు ప్రేరణగా నిలిచాయని, ఉద్యమానికి బలాన్నిచ్చాయని గుర్తు చేశారు.

మాజీ సర్పంచ్ అరెస్టు, బెయిల్ మంజూరు

నారాయణపేట టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట మండలంలోని జాజాపూర్ మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల కొందరు గ్రామస్థులను బెదిరించినట్లు ఆయనపై కేసు నమోదయ్యింది. సోమవారం ఆయనను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు పంపించారు. కొద్దిసేపటికి కోర్టు బెయిల్ మంజూరు చేసిందని ఎస్ఐ రాముడు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎస్సీ కాలనీలో కాలువ ఏర్పాటు



మురుగు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కాలువ

గుండుమాల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాలువ ఏర్పాటైంది. 'మురుగుతో ఇబ్బందులు' శీర్షికన ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తా కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కొన్ని నెలలుగా మురుగునీటితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు గాను పంచాయతీ అధికారులు సోమవారం సిబ్బందితో కాలువ తీయించారు. సమస్య పరిష్కారం కావడంపై కాలనీవాసులు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఒకే ఇంట్లో రెండు జాబ్‌కార్డులు ఎలా ఇచ్చారు?

- డీఆర్‌డీఏ పీడీ మొగులయ్య
- ఊట్కూర్‌లో ఉపాధి హామీ పథకం పనులపై 14వ విడత ప్రజావేదిక



ఊట్కూర్‌లో గ్రామాల వారీగా విచారణ చేస్తున్న అధికారులు

ఊట్కూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఒకే కుటుంబానికి డబుల్ జాబ్‌కార్డులు ఎలా ఇచ్చారని డీఆర్‌డీఏ పీడీ మొగులయ్య ఉపాధి హామీ పథకం ఉద్యోగులను ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2024 నుంచి 2025 వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై నిర్వహించిన 14వ ప్రజావేదికలో ఆయన పాల్గొని, గ్రామాల వారీగా విచారణ చేపట్టారు. మండలంలో రూ.4కోట్ల 37లక్షల 58,864 నిధులతో పనులు చేపట్టగా అందులో రూ.24లక్షల 24,693 మెటీరియల్ పనులు కాగా రూ.4కోట్ల 16లక్షల 74,171 పనులపై విచారణ చేపట్టారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామాలపై రాత్రి 8 గంటల వరకు విచారణ చేశారు. జిల్లా విజిలెన్స్ అధికారి వినయ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి యోగానంద్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఆర్‌పీ కుమార్, ఏపీవో లక్ష్మీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.భాస్కర్, వివిధ గ్రామాల ప్రజలు, ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పాల్గొన్నారు.

జీవో 34ను అమలు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ డిమాండ్
- మునిసిపల్ పార్కు ముందు దివ్యాంగుల ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ

నారాయణపేట టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మూడు సంవత్సరాల క్రితం విడుదలైన జీవో 34ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట మునిసిపల్ పార్కు వద్ద దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, ప్రధాన కార్యదర్శి కే.కాశప్పలు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ శాఖకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.బాబు, కృష్ణ, నర్సప్ప, మల్లేష్, బస్వరాజ్, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కే.రాములు, రంగయ్య, లక్ష్మణ్, శ్రీహరి, వెంకటప్ప సమీరాబేగం తదితరులున్నారు.

నేడు బీజేపీ అర్ధనగ్న ప్రదర్శన

నారాయణపేట న్యూటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస వైద్యం అందించేందుకు జిల్లా ఆసుపత్రి ఏర్పాటు చేయకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహించనున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.సత్యయాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 70 వేల జనాభా ఉన్నారని, పట్టణంలో ఉన్న ఆసుపత్రిని 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కళాశాలకు తరలించారని, దీంతో పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కనీస వైద్యానికి నోచుకోలేకపోతున్నారని వాపోయారు. ఇదివరకు పాత బస్టాండ్‌లో ఉన్న చిన్నపిల్లల ఆసుపత్రిలో వెంటనే ఏరియా ఆసుపత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఉన్నారు.

రణభేరి మహాసభను జయప్రదం చేయాలి

- మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ



మాల మహానాడు రణభేరి సభ కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కృష్ణ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈనెల 23న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాలల రణభేరి మహాసభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నారాయణ అన్నారు. కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాసభ కరపత్రాలను సోమవారం ఆయన విడుదల చేసి, మాట్లాడారు. 2011 జనాభా లెక్కలతో రాష్ట్ర ప్రభుత్వం మాలలకు చేసిన అన్యాయంపై ప్రశ్నించేందుకు ఈనెల 23న రణభేరి మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభాకనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని, మాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్ల నిధులను కేటాయించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేసి, నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు హిందూపూర్ అనిల్, ముడుమాల్ కృష్ణ, తిరుమలేష్, కావలి రంగప్ప, గడ్డల కృష్ణ, అంజప్ప, బి.అంజప్ప, నాగప్ప తదితరులు ఉన్నారు.

అవధూత నర్సింహస్వామి మహిమలు అపారం



శివకుమార్‌రెడ్డి, రవీంద్రవర్మలను సన్మానిస్తున్న అవధూత స్వామి మఠం కమిటీ సభ్యులు

నారాయణపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి వారి మహిమలు అపారమైనవని ప్రముఖ పారిశ్రామికవేత్త రవీంద్రవర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా స్వామి వారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్యానం చేశారు. అనంతరం మఠం కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వామివారి జీవిత చరిత్ర పుస్తకం, చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు, మనోహర్, ప్రసాద్‌గౌడ్, గందె చంద్రకాంత్, యోగి అచ్యుతా ఆశ్రమ సాధకులు విద్యశ్రీ, గోవర్ధన్‌చారి, అర్చకులు, రామకృష్ణ మఠం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.